ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట



## కొత్తకొండ సూర్య మార్ట్‌లో పోలీసుల తనిఖీ

### కాలం చెల్లిన కూల్‌డ్రింక్స్, బిస్కెట్లు స్వాధీనం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని సూర్య మార్ట్‌లో టాస్క్‌ఫోర్స్, ముల్కనూర్ పోలీసులు తనిఖీలు చేసారు. బుధవారం మార్ట్‌లో తనిఖీలు చేయగా కాలం చెల్లిన కూల్‌డ్రింక్స్, బిస్కెట్లు గుర్తించినట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు. రూ.12000 విలువైన కాలం చెల్లిన కూల్‌డ్రింక్స్, బిస్కెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటితో రూ.10,000 విలువ గల నిషేధిత అంబర్ ప్యాకెట్లను పట్టుకున్నట్లు వెల్లడించారు. అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఒక్క ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

### వరంగల్ ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** రైతు సంక్షేమమే ద్యేయంగా ఒక్క ఆర్థిక సంవతంలోనే వ్యవసాయ రంగానికి 30వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వేల మెట్రిక్ టన్నుల గోదాం, డీసిసి బ్యాంక్ ధర్మసాగర్ బ్రాంచ్ నూతన భవనం, కామన్ సర్వీస్ సెంటర్, గోదాం ప్రారంబొత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావుతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం పాటుపడుతున్న విషయాన్ని రైతులు గుర్తించాలని కోరారు. ఒక్క ఏడాదిలోనే 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబం ఆకలితో ఉండకూడదు అని రేషన్ షాప్ ల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. సన్నాలు పండించే రైతులను ప్రోత్సహించాలని 500బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా ద్వారా ఇప్పటి వరకు 40లక్షల మంది రైతులకు 4వేల కోట్లు బ్యాంక్ ఖాతాలలో జమ అయ్యాయని రానున్న వారం రోజులలో 90లక్షల మంది రైతులకు 9వేల కోట్లు అందనున్నాయని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ మొతంగా 30వేల కోట్లు కేటాయించిందని వివరించారు. రైతులకు అండగా ఉంటూ రైతు సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది అనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రజలకు అవినీతి రహితమైన పాలన అందించడం, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు సహకరించాలని కోరారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో డీసిసి బ్యాంక్ సేవలను, పీఏసీఎస్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుంది అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ డానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా తదితర పథకాలతోయూ రైతన్నలను ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు సాధించారని గుర్తు చేశారు.రైతులు, మహిళలు డీసీసీ బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలని ఎంపీ సూచించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ డీసివో సంజీవ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వరంగల్ డీసిసిబి బ్యాంక్ సిఈవో వజీర్ సుల్తాన్, తహసీల్దార్ సదానందం, ఎంపీడివో అనిల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుమారస్వామి, ఏవో రాకేష్, పాలకవర్గ సభ్యులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా మహిళలు కృషి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మహిళలు కృషి చేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష అధ్యక్షతన జిల్లా బూత్ స్థాయి మహిళా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. మహిళల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల నిర్వహణ, మహిళా శక్తి ద్వారా స్వయం సహాయక సంఘాలకు 150 అద్దె బస్సుల నిర్వహణ, 200యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళల పేరుతో ఇందిరమ్మ ఇండ్లు, రూ.500లకే సబ్సిడీ వంట గ్యాస్ అందిస్తుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అంకితభావంతో పని చేస్తున్నామని, ప్రతీ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం వంటిదని, పార్టీలో క్రమశిక్షణ, ఓపికతో ఉండేవారికి పదవులు వాటంతటవే వస్తాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు అండగా నిలువాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మాలోతు సునీత రాజేందర్, దేవేంద్ర, వెలుగు మహేశ్వరి, దొంగరి రేవతి, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

# ఆనందంలో అన్నదాత

### కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మెదక్ జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.వానాకాలం 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో అర్హులైన అందరి రైతులకు నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 2,25,485 మంది రైతుల ఖాతాలలో రూ.134.43 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు.మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. డిబిట్ ఫయిల్ అయిన వారు మరలా వారికి సంబంధించిన మండల వ్యవసాయ అధికారి కార్యాలయంకు వెళ్ళి సంప్రదించగలరు. జూన్ 5 లోపు కొత్తగా పట్టా పుస్తకం వచ్చినవారు వారి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం తీసుకొని సంబంధిత వ్యవసాయ అధికారి కార్యాలయంకు వెళ్ళి జూన్ 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ వివరించారు.

# నకిలీ విత్తనాలను, పురుగుమందులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం/ ఎల్కతుర్తి :** నకిలీ విత్తనాలను, పురుగుమందులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం అయిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు అన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాల్లోని నకిలీ విత్తనాలు వానాకాలం సీజన్లో ఎక్కువగా ప్రత్తి, మొక్కజొన్న, మిర్చి, కూరగాయల విత్తనాలు రైతులు కొనుగోలు చేస్తున్నారని, ఇదే అదునుగా తీసుకొని వ్యాపారులు నకిలీ విత్తనాలు రైతులకు అంటగడుతున్నారు అని ఆయన అన్నారు. అధికారులు వ్యాపారులపై చూసి చూడనట్టు దాడులు చేస్తున్నారని, అదేవిధంగా వ్యవసాయ పనులు చేసుకుంటూ రైతులపై పిడుగులు పడడం తాము నమ్ముకున్న చేన్లోనే ప్రాణాలు పోవడం బాధాకరమని ఆయన అన్నారు. విపత్తులను అడ్డుకోవడం ఎవరివల్ల కాదని, సహజ సిద్ధమైన వానలు దూరమై అకాల వర్షాలు పడుతున్నాయని, దీనికంతటికి మారిన వాతావరణ పరిస్థితులు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అంచనా ప్రకారం ప్రతి సంవత్సరం సుమారు 2000 మందికి పైగా పిడుగు పడి చనిపోతున్నారన్నారు. వాన కంటే ముందు ఉరుములు మెరుపులతో పిడుగులు పడుతున్నాయని దీంతో జనంతో పాటు మూగజీవాలు ఆవులు, గొర్రెలు, మేకలు బలైపోతున్నాయని, ఇంతటి విధ్వంసాన్ని సృష్టిస్తున్న పిడుగుపాటు నుంచి రైతంగాన్ని కాపాడాలని, ఇందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో చేనులో లైట్నింగ్ కండక్టర్లను ఏర్పాటు చేయాలని, ఇవి పిడుగు పడినప్పుడు అధిక విద్యుధావేశాన్ని గ్రహించికొని భూములోకి పంపిస్తాయని అన్నారు. ఇవి ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి పెద్ద విషయం కాదు పట్టణాలలో ప్రభుత్వ భవనాలపై ఈ లైట్నింగ్ కండక్టర్లను విధిగా ఏర్పాటు చేస్తారని, మరి పల్లెల్లో వ్యవసాయ క్షేత్రాల్లో ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## అధిక సంఖ్యలో ఉన్న యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడమే కాకుండా, రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న యాదవ జాతికి కేబినెట్ లో చోటు లేకపోవడం సిగ్గుచేటని అఖిల భారత యాదవ సంఘం సభ్యుడు, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. బుధవారం హన్మకొండ రాంనగర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమాశంలో అఖిల భారత యాదవ సంఘం సభ్యులు రాజారాం యాదవ్, గోవర్ధన్ యాదవ్, సుందర్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 30న హైదరాబాదులో జరిగే యాదవుల ఆత్మగౌరవ సభకు భారీసంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు లేరు అనే సాకుతో యాదవ జాతిని వెనకబాటుకు గురిచేయవద్దని, వెంటనే మంత్రి పదవి కేటాయించాలని కోరారు. ప్రతీ జిల్లాలో, నియోజకవర్గంలో యాదవ కులస్తులు ఆవేదనతో ఉన్నారని చెప్పారు. నీతికి, నిజాయితీకి ప్రతీక యాదవ జాతి అని చెప్పే కాంగ్రెస్ పెద్దలు తక్షణమే మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మంచి మనస్సుతో అలోచించి కులానికి పదవి కల్పించాలని విన్నవించారు. రాజారాం యాదవ్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన యాదవుల ఆత్మగౌరవ సభ ఇందిరా పార్క్ లో నిర్వహిస్తున్నామని, యాదవ బిడ్డలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనివిప్పు కలిగేలా ఈ సభ ఉండబోతోందని పేర్కొన్నారు. సభను విజవంతం చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా యాదవులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు మంత్రి పదవి లేకపోవడం దుర్మార్గపు చర్య అని అభివర్ణించారు.హిందూ జాతికి భగవద్గీతను అందించిన జాతి యాదవ జాతి అని, తెలంగాణలో గోల్కొండను నిర్మించిన చరిత్ర యాదవ జాతిదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ నింపబోయే కేబినెట్ పదవుల్లో యాదవ జాతికి పెద్ద పీట వేయాలని కోరారు. యాదవులను మరిచిపోతే కచ్చితంగా తగిన మూల్యం చెల్లిస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా చాటుతామని హెచ్చరించారు. మేకల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు మొదటి అడుగు వేసి ఓట్లు వేసింది యాదవ జాతి బిడ్డలేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ యాదవ్, గీరబోయిన రాజయ్య యాదవ్,మేకల కృష్ణ యాదవ్, మాదం రజనీ కుమార్, సిద్దిరాజు యాదవ్, గండ్రకోట రాకేష్ యాదవ్, పృధ్వి యాదవ్, ప్రమోద్ యాదవ్, సాయి యాదవ్, రాజు యాదవ్, యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పత్తిపాక కస్నాతండా లలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ న పథకంలో మంజూరి చేసిన లబ్ధిదారులకు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కా గృహం లేని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి విడుదల చేసిందని ఆయన అన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని, ఇందులో ఎలాంటి సందేహాలు పడకూడదని, పక్క గృహం లేని వారందరూ అర్హులేనని ఆయన అన్నారు . ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన వారు త్వరితగతిన గృహాల నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, న్యాయవాది తిరుమల నాయక్ , నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కుసుమ చెల్లి కేశవులు, కేవీ సుబ్బారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, పత్తిపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉసిల్ల పాటి రాజు, బొల్లె బోయిన సురేష్,కస్నా తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ బాలాజీ, ఉప సర్పంచ్ తుల సిరాం, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టింది దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రణయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఇలాగే తగ్గుముఖం పడితే ప్రభుత్వం నేషనల్ లైజేషన్ విధానంతో ఈ ఆదర్శ పాఠశాలను రద్దుచేసి ఇందులోని విద్యార్థులు ఉపాధ్యాయులను మొత్తం ఇతర మండలాలకు తరలించే ప్రమాదం పొంచి ఉందని దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నెక్కొండ మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నేతలకు మండల అభివృద్ధి కోసం ఆకాంక్షించే వారిపై ఉందని ఆయన అన్నారు. ఆరు నుండి పదవ తరగతి వరకు ఇంటర్మీడియట్ అన్ని తరగతులలో విద్యార్థులను చేర్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, గత 13 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఈ ఆదర్శ పాఠశాల ప్రారంభించి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆంగ్ల విద్య అందించి కన్నవారి కలలు సకారం కోసం ప్రభుత్వం కృషి చేసిందని, ప్రస్తుతం నెక్కొండ ఆదర్శ పాఠశాల ఉనికి కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని ఎందుకోసం ప్రతి ఒక్కరు శ్రమించి వారి వారి గ్రామాలలోని విద్యార్థి విద్యార్థులను పాఠశాలలో చేర్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని ఇలాంటి మోడల్ స్కూళ్లలో మీ పిల్లలను చదివిస్తే వారి భవిష్యత్తు ఎంతో బాగుంటుందని, ఆయన అన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో విద్యా హక్కు చట్టాన్నీ అమలు చేయాలి




**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఏఐఎఫ్‌డిఎస్) వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఉమారాణికి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో కార్పొరేట్ విద్య పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2009 విద్యా హక్కు చట్టంలో భాగంగా ప్రైవేటు పాఠశాలల్లో 25శాతం నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అమలు చేయాలని అధికారులను కోరారు. జర్నలిస్టు పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో మాదిరిగానే ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని, బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని తక్షణమే ఉపసహరించుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యజమాన్యాలపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని, డివిజన్ పరిధిలో ఉన్నటువంటి హాస్టలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు కళ్లెపల్లి రాకేష్, ఏఐఎఫ్‌డిడబ్ల్యూ వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు మార్త సుధ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** రైతులు తప్పనిసరి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వరంగల్ జిల్లా నెక్కొండ మండల వ్యవసాయ అధికారి నాగరాజు, విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే రైతు ప్రయోజనకరమైన పథకాలన్నీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఉన్న రైతులకు మాత్రమే భవిష్యత్తులో ఆందు తాయని, కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఉన్న రైతులకు మాత్రమే భవిష్యత్తులో అందం ఉన్నాయని, ఇది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్బుక్ జిరాక్స్, ఆధార్ కార్డుతో లింకు అయిన మొబైల్ నెంబర్ ను మీ మీ గ్రామాల్లోని మండల విస్తారణ అధికారులకు అందించి వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారిణి వసంత తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఇంచార్జ్ వంగ రవి యాదవ్ అధ్యక్షతన నర్సంపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సిలువేరు ద్రోణా చారి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్స్ దృష్టిలో ఉంచుకొని బీసీలందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. కోటి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో బాగంగా నర్సంపేట లో నేటితో 1500 సభ్యత్వాలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కొమ్మాలు, చీర పద్మ రమేష్, సిలువేరు మానస, ఓదెల రంజిత్, సాంబలక్ష్మి , మండల ఐలమ్మ, ఓదెల, నగేష్, రమ తదితరులు పాల్గొన్నారు.

## జంగల్ సఫారీకి అధునాతన వాహనాలు

**ప్రజాపక్షం/హాజీపూర్ :** హాజీపూర్ మండల పరిధిలోని ఎసిసి క్వారీలో ఉన్న జంగల్ సఫారీకి రెండు కొత్త, ఆకర్షణీయమైన సఫారీ వాహనాలను బుధవారం అధికారులు ప్రారంభించారు. పర్యాటకులకు మరింత సురక్షితమైన, ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడమే లక్ష్యంగా ఈ అత్యాధునిక వాహనాలను అందుబాటులోకి తెచ్చినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. నూతన వాహనాలు ఎలాంటి శబ్దం చేయకుండా, అడవిలోని వన్యప్రాణులను దగ్గర నుండి గమనించడానికి పర్యాటకులకు అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుందని, పర్యాటకులు ఇకపై మరింత సౌకర్యవంతంగా, జాగ్రత్తగా ప్రకృతి అందాలను ఆస్వాదించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఇకనుండి సఫారీ మార్గంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడానికి, లంచ్ ఏర్పాటు చేసుకునే అవకాశం కూడా పర్యాటకులకు కల్పించారు. అయితే, ఈ వేడుకలన్నీ పూర్తిగా ప్లాస్టిక్ రహిత విధానంతో నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిఓ సర్వేశ్వర్, ఎఫ్ఆర్ఓ అత్తె సుభాష్, ఎఫ్ఎస్ఓ అతహుల్ల, ఎఫ్‌బిఓలు రాజేందర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణభారతి మండల సమాఖ్యలో ఘనంగా రజతోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రం లోని స్వర్ణభారతి మండల సమైక్య ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో బుధవారం రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య కార్యాలయ ఆవరణలో ఏపీఎం ఇమామ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా డిఆర్డిఏ పిడి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు తమ అనుభవాలను అభివృద్ధిని వివరించారు.డిఆర్డిఏ పిడి బాలకృష్ణ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులను కేటాయిస్తూ పెద్దపీట వేస్తున్నాయని మహిళలందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు.అనంతరం స్వర్ణభారతి మండల సమాఖ్య వ్యవస్థాపక పాలక వర్గం అధ్యక్షురాలు ంధ్యారాణి, రజియా, సరస్వతి లను శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి బాలకృష్ణ, సోమయ్య, ఇమామ్, బాబా, గ్రామ మహిళ సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: రైతులు విత్తనాలు భూమిలో విత్తుకోవడానికి ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలని అందుకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయాధికారి విజయ నిర్మల తెలిపారు. రైతు భూమిలోని మొదట మట్టిని వర్షపు నీటికి కొట్టుకుపోకుండా వరాలను సరిచేసు కోవాలని, దీని వల్ల తొలకరి వర్షం కురిసే నాటికి భూమి అధికంగా నీటిని నిలుపుకునే సామర్థ్యాన్ని పెంచుకుంటుందన్నారు. పంటను బట్టి రైతులు లోతు దుక్కులు దున్నుకోవాలని దీనివల్ల భూమి లోని క్యాపాలు, లారాలు బయటకు వచ్చి ఎండకు చనిపోవడం జరుగుతుందని, కొన్ని పురుగులను, లారాలను పక్షులు తింటాయని తెలిపారు. ఇలా సహజసిద్ధంగా పురుగులను అరికట్టవచ్చన్నారు. పురుగు మందుల వాడకాన్ని తగ్గించి వాతావర ణాన్ని పురుగుమందుల కాలుష్యం నుండి కాపాడ వచ్చని, పచ్చి రొట్ట ఎరువులను పూత దశలో కలిసి ఉండడం వల్ల భూమిని అదనంగా సేంద్రియ ఎరువులను అందించవచ్చని తెలిపారు. సేంద్రియ ఎరువుల వాడకం వల్ల భూసారం పెరుగుతుందని, భూమిలో చవుడు శాతాన్ని తగ్గించవచ్చని, ఉప్పు నీల్లను కూడా సాగులోకి తేవచ్చన్నారు. సేంద్రియ ఎరువుల వాడకం వల్ల రసాయనిక ఎరువులను తగ్గించవచ్చని ఇలా వరుసగా మూడు సంవత్సరాలు జీలుగ పంటను గాని జనుము పంటను గానీ సాగుచేసి భూమిలో పూత దశలో కలియదున్నడం వల్ల భూమికి సేంద్రి కారకం అందుతుందని డిఏఓ సూచించారు. భూమిలో పంటకు మేలు చేసే సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయని, అదనంగా 10నుంచి 15కిలోల నత్రజని ఎరువులు భూమికి అందుతాయని, కొద్ది మోతాదులో భాస్వరం అందుతాయని ఆమె తెలిపారు.

## మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు నెంబర్లు వేయాలని నిరసన



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: జనగామ పట్టణం లోని మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు వెంటనే నెంబర్లు వేసి మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వ ర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు నెంబర్లు వేయాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా రీలే నిరాహర దీక్షలు చేస్తున్నారు. బుధవారం రాపర్తి రాజు దీక్షల్ని సందర్శించి మాట్లాడారు. 201213లో 1144 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ప్రభుత్వం స్థలాలు చేపలేద న్నారు. ఇటీవల స్థలాలు చూపగా ఇంటి నెంబర్లు వేసి మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. రేకుల షెడ్స్ వేసుకున్న పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను అర్థం చేసుకో వాన్నారు. కిరాయి ఇంటిలో ఉండు ఎవరైనా చని పోతే శవాన్ని ఇంటి ముందు వేయనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మానసికంగా కుంగిపో తున్న పేదలు అనేక ఇబ్బందులు పడుతూ గుడిసెలు, షెడ్లు వేసుకున్నారన్నారు. వారికి వెంటనే నెంబర్లు వేసి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, నాయకులు సిలువేరు ఉపేందర్, కొణిదల అంజమ్మ, ఎండి ఫాతిమా జోగు భాగ్య, కంది స్వరూప, యశోద, పద్మ, రేణుక, స్వరూప, కళ, హసిని పాల్గొన్నారు.

## రవికుమార్‌కు కేశవ రెడ్డి స్మారక కళాజ్యోతి పురస్కారం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : పలివెల్పుల ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచే స్తున్న వెనిశెట్టి రవికుమార్ కుచిత్తూరుకు చెందిన ఎం.వి. కేశవరెడ్డి స్మారక కళాజ్యోతి పురస్కారం లభిం చింది. చిత్తూరు లోని నాగయ్య కళా మందిరంలో జరిగిన జాతీయ స్థాయి అవార్డుల కార్యక్రమంలో అవార్డును వెనిశెట్టి రవికుమార్ అందుకున్నారు. వివిధ రంగాలలోని కళాకారులను ప్రోత్సహించడం,విద్యా, సామాజిక,వికలాంగుల కొరకు పలు సామాజిక సేవల్లో పాల్గొని, స్వచ్ఛందంగా రక్తదానం,తల్లిదండ్రులు పాదపూజ,మట్టి వినాయకులను,మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేసినందున ఆయనకు ఈ అవార్డును అందజేసారు.మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ కుటుంబ సభ్యుడు (మనమడు)సుబ్రహ్మణ్యం, సినీనటుడు రాజేంద్ర ప్రసాద్, సుద్దాల అశోక్ తేజ, పద్మావతి విశ్వ విద్యాలయం తెలుగు విభాగం అధిపతి కృష్ణవేణి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎం.వి.శ్రీధర్ రెడ్డి, భారత తెలుగు రచయితల సమాఖ్య అధ్యక్షులు సి.నారాయణ స్వామి పాల్గొన్నారు.అవార్డు పొందడం పట్ల హనుమకొండ ఎం.ఈ.ఓ. నెహ్రూ నాయక్,మర్కజీ కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.రామారావు వెనిశెట్టి రవికుమార్ కు అభినందనులు తెలియజేశారు.

## పెన్షన్ దారులకు ఆశనిపాతంలా కేంద్ర చట్టం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టం పెన్షన్ దారులకు ఆశనిపాతంలా మారనుందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మార్చి మాసంలో పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి ఆమోదింప జేసిన ఈ చట్టంతో దేశ వ్యాప్తంగా పెన్షన్ దారులు పలు సమస్యలను ఎదుర్కొననున్నారని, ఇందుకు వ్యతిరేకంగా బహుముఖ పోరాటాలకు,ఆందోళనలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం జిల్లాలోని అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ మాట్లాడుతూ ఈ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ,ఇప్పటికే ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసిందని ,సంతకాల సేకరణ చేయాలని పిలుపు నిచ్చిందని ఆయన తెలిపారు. ఆ పిలుపుకు అనుగుణంగా పెన్షన్ దారులు ఐక్యంగా కదిలి చట్ట రద్దు కోసం జరిగే పోరాటాలలో పాలుపంచుకోవాలని రామ మనోహర్ విజ్ఞప్తి చేశారు.పదవీ విరమణ బకాయిలను సత్వరమే విడుదల చేయాలని, పెన్షనర్ల కు డిఆర్ ను నగదు గా చెల్లించాలని డిమాండ్ చేశారు. 90 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ సమావేశంలో యన్ రవీందర్, ఎ వనజ, జ్యోతి రమణి , కుమారస్వామి, భిక్షపతి, యుగేందర్, కృష్ణమూర్తి, స్వామి, హనుమంత రావు, సుధాకర్ , సూర్యప్రకాశ్ , రాజేందర్, రమేష్, కృష్ణకుమార్, బేతి రమేష్, బల రాములు వందన సమర్పణ చేశారు.

## వ్యాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ జిల్లా కాశిబుగ్గ 21వ డివిజన్ బిజెపి 71 వ బూత్ అధ్యక్షులు దేవులపల్లి రాకేష్ కు ఇటీవల ఆయన భార్య సీకేఎం హాస్పిటల్ లో డెలివరీ అయినందున ఆరోగ్య ఖర్చుల కోసం 5000 బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 600 పైచిలుక కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం, పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరుగుతున్నదని ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లల చదువుల కొరకు ఆర్థిక సాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత,వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్,మండల కార్యదర్శి గాదె భిక్షపతి,సురేందర్ పాల్గొన్నారు.

## హక్కుల సాధన కోసం బిసిలు ఐక్యంగా ఉద్యమించాలి

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: బీసీలు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని బిసిహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు.భూపాలపల్లి లోని రావి నారాయణరెడ్డి భవన్ లో భీమనాధుని సత్య నారాయణ అధ్యక్షతన జరిగిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా2వ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ, బిసి సంఘాల పోరాట ఫలితంగానే ఎట్టకేలకు కేంద్రప్రభుత్వం దేశజనగణనలో కులగణనకు ఆమోదించి గెజిట్ ప్రకటన చేసిందని అన్నారు. 2021లో జరగాల్సిన జనగణన కుంటి సాకులతో వాయిదా వేసిన కేంద్ర ప్రభుత్వం 2027లో నిర్వహిస్తామని చెప్పడం బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2025 లోనే జనగణన పూర్తి చేసి బీసీల ఎడల తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. చట్టసభలలో బిసిలకు50శాతం రిజర్వేషన్ కల్పించాలని, మహిళా రిజర్వేషన్ లో బిసి కోటా నిర్ణయించాలని, జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి బీసీల అభివృద్ధికి సంక్షేమానికి ఖర్చు పెట్టాలని అన్నారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు జరపాలన్నారు. సకల రంగాలలో మేమెంతోమాకంత నినాదంతో బీసీ లందరూ సమైక్యంగా పోరాడాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బీసీ ఉద్యమాలకు సిపిఐ ఎల్లవేళలా అండదండగా ఉంటుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ మాట్లాడుతూ, అన్ని రంగాలలో వెనుకబడిన బీసీల సంక్షేమానికిఅభివృద్ధికి అంకితభావంతో పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు క్యాతరాజు సతీష్, మెరుగు రమేష్, మేడి శేఖర్, రమేష్ చారి, భద్రయ్య గోలి లావణ్య, భద్రమ్మ పాల్గొన్నారు.

## రైతన్నలకు పెట్టుబడి సాయం అందించిన సిఎంకు కృతజ్ఞతలు

ప్రజాపక్షం/హసన్‌పర్తి: కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వమని రైతన్నలకు రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయం అందిస్తున్న రైతుల పక్షపాతి, సీఎం రేవంత్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులకు నియోజకవర్గ ప్రజల తరపున హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు బంధు పథకంతో నిన్నటి నుంచి రైతుల అకౌంట్లో డబ్బులు పడటం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ వస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందని రైతులందరికీ ఎలాంటి కోత లేకుండా ఎన్ని ఎకరాల భూమి ఉంటే అన్ని ఎకరాలకు అకౌంట్లో డబ్బులు వేస్తుందన్నారు. బడ్జెట్‌లో దాదాపు రూ. 70 వేల కోట్లకు పైగా రైతు సంక్షేమానికి కేటాయించిందన్నారు. రైతు బంధు పథకంతో 70 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రైతులందరికీ రైతు బంధు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులకు రైతన్నలంతా అండగా ఉండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో ఊరూరా కాంగ్రెస్‌ను గెలిపించాలని మహేందర్‌రెడ్డి రైతులను కోరారు.

## పోలీసు అధికారులను తప్పించాలి

ప్రజాపక్షం/వరంగల్ టౌన్: ఏ పదవి లేకున్నా మంత్రి భర్త హోదాలో కొండా మురళీధర్‌రావుకు ఏసీపీతో సహ పోలీసులు రక్షణ వలయంగా సేవలు అందించడానికి బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఖండించారు. ఇటీవల కొండా మురళీధర్‌రావు వరంగల్‌లో పలు అధికారిక కార్యక్రమాలతో పాటు వివాహ విందులు, వినోదలకు వెళ్లినపుడు వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్‌తో పాటు మిల్స్ కాలనీ, ఇంతెజార్ గంజ్, మట్టెవాడ సీఐలతోపాటు ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఎస్కార్ట్‌గా వెళ్లడాన్ని తప్పుపట్టారు. పోలీసుల పొరపాటును గుర్తించి వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ ఏసీపీ నందిరాంనాయక్‌తో పాటు పోలీసులకు షోకాజు నోటీసు ఇవ్వడాన్ని స్వాగతించారు. షోకాజ్ నోటీసు కాకుండా తప్పు చేసిన వారిని విధుల నుంచి తప్పించాలని, ఏసీపీ నందిరాంనాయక్‌తో పాటు బాధ్యులందరినీ తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కానిపక్షంలో బీజేపీ పక్షాన ఆందోళన చేస్తామన్నారు.

## ఇసుక తరిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ రామ్‌చరణ్

ప్రజాపక్షం/జఫర్‌గడ్: ఆకేరు వాగు పరిధిలో ఉన్న కూనూరు, తిడుగు, గర్మిళ్లపల్లి ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రామ్‌చరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆకేరు వాగు పరిధిలో ఇసుక తరలించకుండా ఇసుక రవాణాకు అనుకూలంగా ఉన్న దారిలలో గుంతలు తీయడం జరిగిందని కావున ఇకనుండి ఆ గుంతలు ఎవరైనా పూడ్చినా, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఇసుక తరలింపును మానుకోవాలన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్ బాక్స్‌లు పంపిణీ

ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన రాపాక ఉదయ్ పెళ్లిరోజు సందర్భంగా మండలంలోని దర్దేపల్లి పాఠశాలలో చదువుతున్న 40 మంది పేద విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్సిల్ బాక్స్‌లు, పెన్సిల్స్, క్రెయాన్స్, ఎరైజర్, షార్ప్‌నర్స్ సుమారు రూ.3వేలు విలువ వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం కె వెంకటేశం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సూర్య ప్రకాశ్, వెంకట్ నర్సయ్య, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయికి ఎంపికైన ఎంపిపిఎస్ విద్యార్థులు

ప్రజాపక్షం/రాయపర్తి: మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు క్రీడ పాఠశాలలో ప్రవేశం కోసం బుధవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు హర్షిత, ఇస్సాక్ పాల్, అర్చన, మాధురి, అశ్విక, హర్షిత్ జిల్లాస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, మురళి, వివేక్, నరేష్, రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపులలో నకిలీ మందులను అరికట్టాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలో ఎక్కడబడితే అక్కడ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మెడికల్ షాపులలో నకిలీ మందులు అరికట్టాలంటూ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డైరెక్టర్ కావటి యాదగిరి ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఖిలాషాపూర్, మేకలగట్టు, రామరాయిని బంగ్లాలో ఐదవ రోజు సందర్భంగా గొర్రెల మేకల పెంపక దారుల సహకార సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశం ఏర్పాటుచేయగా యాదగిరి హాజరై మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో గొర్రెలకు, మేకలకు వైద్యులు చికిత్స అందించి రాసిన మందుల కొరకు మెడికల్ సాపులను ఆశ్రయిస్తే నకిలీ మందులతోపాటు శాంపిల్ మందులు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. జిల్లాలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు చేపట్టి మెడికల్ షాపుల ఆట కట్టించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు గుండా వెంకటయ్య, రాజు, యాదగిరి, సాంబరాజు, సమ్మయ్య, యాదగిరి, వేణుగోపాల్, సురేష్, దాసరి రవి, సీహెచ్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ అధ్యక్షుడిగా గుమ్మడి సత్యనారాయణ

**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్ అండ్ సీడ్స్ నూతన కమిటీ అధ్యక్షుడు చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుమ్మడి సత్యనారాయణ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షుడు గా సర్వ రాజు, ప్రధాన కార్యదర్శి పువ్వటి హరికృష్ణ, సహాయ కార్యదర్శి కైరిక కిషన్ రావు, కోశాధికారి జిన్నె వేణు, కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్, గంజి రవీందర్, జోగు భాను చందర్, మార్రెళ్ల దేవేందర్ రెడ్డి, గుండెబోయిన మహేందర్ లను చిట్యాల మండలంలోని ఫర్టిలైజర్ షాప్ ల యజమానులు అందరూ సమావేశమై ఏకగ్రీవంగా నూతన కమిటీ ని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## చిట్యాల మండల ఆర్యవైశ్య సంఘము అధ్యక్షుడిగా చిన్నాల రమేష్

**ప్రజాపక్షం/చిట్యాల:** ఆర్యవైశ్య సంఘం చిట్యాల మండల అధ్యక్షుడిగా మండలంలోని నైన్పాక గ్రామానికి చెందిన చిన్నల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జయశంకర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆదేశానుసారం బుధవారం చిట్యాల మండలం లోని ఆర్యవైశ్య సంఘం ఎన్నిక నిర్వహించగా అధ్యక్షుడిగా చిన్నల రమేష్, ప్రధాన కార్యదర్శిగా యాంసాని శ్రీనివాస్,కోశాధికారిగా మడిపడిగె సంపత్ కుమార్, యూత్ అధ్యక్షునిగా భూపతి వేణు గోపాల్, ప్రధాన కార్యదర్శిగా బజ్జూరి వంశీకృష్ణ, కోశాధికారిగా తఙుకు రోహిత్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, ఎన్నిక అధికారులుగా అయిత రమేష్,గర్రెపల్లి అనిల్ కుమార్, తెలంగాణ రాష్ట్ర నాయకులు సిరిపా అనిల్, భూపాలపల్లి జయశంకర్ జిల్లా అధ్యక్షులు పవిత్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తఙుకు శ్రీనివాస్, జిల్లా నాయకులు నూకరాజు, మండలంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఐక్య రైతు సంఘం మహాసభలు జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/తొర్రూరు :** అఖిల భారత ఐక్య రైతు సంఘం ఈ నెల 20న మహబూబాబాద్‌లో నిర్వహించే జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని తొర్రూరు డివిజన్ అధ్యక్షులు ఊడుగుల రాములు కోరారు. బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో రాములు మాట్లాడుతూ భారత రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాట కర్తవ్యాల కోసం సభలు జరుపుకోవాలని నిర్ణయాలు చేస్తామని అన్నారు. రైతాంగం నకిలీ విత్తనాలు, ఎరువులతో ప్రతీ ఏడాది పెద్ద ఎత్తున నష్టపోతుందని, వాటిని అరికట్టడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అన్నారు. రాష్ట్ర రైతాంగానికి రుణమాఫీ పూర్తిగా చేయలేదని, మాటలతో కాలయాపన చేయడం తప్ప అర్హులకు అందడం లేదన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతాంగానికి పంట రుణాలు వెంటనే అందించాలని కోరారు. అధిక వడ్డీలతో రైతాంగం దివాలా తీసి అప్పుల పాలవుతున్నారని, చివరికి ఆత్మహత్యలే మార్గాలన్న పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం తెస్తానని ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. రైతు పండించిన పంటలను అమ్ముకోవడానికి ఉన్న మార్కెట్లను ప్రైవేటు పరం చేస్తూ అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు లబ్ది చేస్తున్నారని ఆరోపించారు. వేలాది మంది సభ్యత్వం కలిగి ఉన్న మహబూబాబాద్ జిల్లాలో ఈ మహాసభలకు 15 మండలాల నుండి ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు కె.రాజేశ్వర్‌రెడ్డి, డివిజన్ కార్యదర్శి జక్కుల యాకయ్య, డివిజన్ ఉపాధ్యక్షుడు గజ్జి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బుధవారం నగర పరిధిలోని 45, 46 డివిజన్ లోని కడిపికొండ, రామన్న పేట ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా కమిషనర్ 45వ డివిజన్ లో డీసిల్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం తడి, పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోకు అందజేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముద్రించిన కరపత్రాలను స్థానికులకు అందజేసి గృహాలకు స్టికర్ లను అంటించారు. శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడిన కమిషనర్ అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి విధి నిర్వహణ తీరు ను సిబ్బందిని అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ప్రధాన రహదారులతో పాటు అప్రోచ్ రోడ్లను శుభ్రంగా ఉంచాలని ప్రజల నుండి ఏలాంటి ఫిర్యాదులు రాకుండా సందుల్లోకి వెళ్లి చెత్త సేకరణ జరపాలని ముందస్తు సమాచారం. ఇవ్వకుండా గైర్హాజరు కాకూడదని సూచించారు. రామన్నపేట ప్రాంతంలో గ్రేవీ యార్డును పరిశీలించిన కమిషనర్ గేటును ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా నీటి నాణ్యత నిర్ధారణ లో భాగం గా క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా|| రాజారెడ్డి, వెటర్నరీ వైద్యులు డా|| గోపాల్ రావు, ఈ ఈ సంతోష్ బాబు, ఏ ఈ రామన్న, సానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారికి బోనం కార్యక్రమం విజయవంతం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ నగరంలోని భద్రకాళి దేవస్థానం నందు మీడియా సమావేశం లో భాగంగా కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశముల ప్రకారం సింహవాహిని శ్రీ మహంకాళీ దేవస్థానం, లాల్ దర్వాజా హైదరాబాదు వారు తెలంగాణా సంస్కృతి, సంప్రదాయములను ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేయుటకు గత 11 సంవత్సరము లుగా దేశం నలుమూలలా ఈ బోనాల కార్యక్రమం అమలు పరుస్తూ ఈ సంవత్సరం నుండి వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో ముఖ్య అతిథిగా తెలంగాణా అటవీ పర్యాటక మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ , గౌరవ అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, చేతుల మీదుగా ఆదివారం 2262025 రోజున శ్రీ భద్రకాళీ అమ్మవారికి బంగారు బోనం సమర్పించుట జరుగును. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారికి బోనం సమర్పిస్తారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లాల అధికార, అనధికార రాజకీయ నాయకులు పాల్గొంటారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాం. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి సహాయ కమిషనర్ కే.శేషు భారతి ఆలయ అధికారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల విద్య కోసం దారి చూపేవారేలేరా...!

**ప్రజాపక్షం/వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పీచర గ్రామశివారులోని వావిల్లకుంట తండా ప్రభుత్వ పాఠశాలకు,అంగన్ వాడీ కేంద్రానికి గిరిజన విద్యార్థులు విద్యకోసం వెల్లాలంటే పొలం గట్ల మీదుగానే వెల్లాలా అని విద్యార్థులు విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అభిప్రాయం మేరకు గతంలో ఇదేగ్రామానికి చెందిన ఓదాత పాఠశాలకు,అంగన్‌వాడీ భవన నిర్మాణానికి స్థలాన్ని దానం ఇచ్చారు కాని ఆపాఠశాలకు దారిలేక విద్యార్థులు విద్యను అభ్యసించడంకోసం ఏల్ల తరబడి పొలం గట్ల మీదుగా తల్లి దండ్రుల సహకారంతోనే వెల్లాల్సిన పరిస్థితి నెలకొంటుందని చిన్నారులు పొటం గట్లమీదుగా వెల్లే క్రమంలో కాలు జారి పొలం పడిపోయి ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని తెలుపుతున్నారు.రాజకీయనాయకులు తమ పబ్బం గడుపుకోవడానికే మావద్దకువచ్చి ఓట్లు దండకుంటున్నారే తప్ప మాబాధలు పట్టించుకునేవారేలేరని ఆవేధన వ్యక్తం చేస్తున్నరు.ఇకనైనా ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించి విద్యార్థులకోసం రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

## భీమదేవరపల్లి మండలంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఈనెల 3నుంచి 18వరకు భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. బుధవారం మండలంలోని భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో రెవెన్యూ సదస్సులు ముగిసాయి. మండలంలో 12 రెవెన్యూ గ్రామల్లో నిర్వహించిన సదస్సులకు రైతుల నుంచి 1351 దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో సాదబైనామా కోసం అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయి. అసైండ్ ల్యాండ్ సమస్యలు 210, వారసత్వ పట్టాల కోసం 100, పట్టాలో పేర్లు తప్పులు, నిషేధిత జాబితాలో భూములు, పిఓటి వంటి సమస్యల పరిష్కారం కోసం రైతులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను అధికారులు విచారణ చేసి పరిష్కారించనున్నారు. భూసమస్యలపై వంగర గ్రామంలో అత్యధికంగా 291, అత్యల్పంగా రత్నగిరిలో 53 దరఖాస్తులు చేసుకున్నారు.

## ముల్కనూర్ సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నిక ఏకగ్రీవం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ముల్కనూర్ సహకార పరపతి సంఘంలో నిర్వహించిన 5డైరెక్టర్ స్థానాలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి కోదండ రాములు బుధవారం తెలిపారు. రోటేషన్ పద్ధతిలో జరిగే ముల్కనూర్ సహకర సంఘం ఎన్నికలకు 5డైరెక్టర్ స్థానాలకు నామినేషన్లు స్వీకరించారు. మొత్తం నామినేషన్లు 11 స్వీకరించగా 5గురు అభ్యర్థులు మినహా మిగిలిన వారు ఉపసంహరణ చేసుకున్నారు. కాగా ఎన్నికల అధికారి ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. గెలుపొందిన వారిలో అల్లిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, బొల్లంపెల్లి కుమారస్వామి, గనవేన శ్రీనివాస్, గుర్రాల భాస్కర్ రెడ్డి, కాసిరెడ్డి వసంత ఉన్నారు.

## రేషన్ బియ్యం పట్టుకున్న ఎస్సై సురేష్

**ప్రజాపక్షం/వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ బి కిషన్ ఆదేశాలమేరకు పోలీస్ సిబ్బంది మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం పెట్రోలింగ్ చేయుచుండగా పీచర గ్రామంలో మధ్యాహ్న సమయంలో అందాద 3.20 నిమిశాలకు ఒకవ్యక్తి తనకు సంబందించిన రేషన్ బియ్యాన్ని పీచర గ్రామానికి చెందిన రాగి సంతోష్ కిరాణా షాపులో అమ్ముతుండేవాడని ఎస్సై సురేష్ తెలిపారు.ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాగి సంతోష్ అక్రమ సంపాదనే ధ్యేయంగా భావించి తక్కువ పెట్టబడితో సులువైన మార్గంలో ఎక్కువ మొత్తం డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రేషన్ బియ్యం కొనుగోలు చేసే వ్యక్తి కావడంతో కిరాణాషాపులో రేషన్ బియ్యం అమ్ముచుండగా ఇది గమనించిన పోలీస్ కానిస్టేబుల్లు జె రమేష్,వేణు కిరాణాషాపులోకి వెళ్లి చూడగా షాపులో 15 తెల్లని బస్తాలలో (7.5) క్వింటాల్ల రేషన్ బియ్యంను పట్టుకున్నారు,ఇట్టి బియ్యం విలువ రూ37,500 / ఉంటుంది కనుక వెంటనే గ్రామంలోని కొంతమంది సమక్షంలో పంచులు నిర్వహించిఅట్టి బియ్యాన్ని సేకరించి పోలీస్‌స్టేషన్‌కు తరలించి బియ్యం వ్యాపారి రాగి సంతోష్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఎ సురేష్ తెలిపారు .

## అడవుల పరిరక్షణకు సైకిల్ యాత్ర

**ప్రజాపక్షం/వాజేడు :** పర్యావరణ పరిరక్షణ కోసం ఒక యువకుడు సైకిల్ యాత్ర చేపట్టాడు. సేవ్ ట్రీస్... సేవ్ ఎర్త్ అనే నినాదంతో బయలుదేరాడు. భద్రాద్రి కొత్తగూడెం నుంచి బయలుదేరి దేశ పర్యటనకె ప్రయాణం సాగిస్తున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం నుంచి 130 కిలోమీటర్లు ప్రయాణం చేసి ములుగు జిల్లా వాజేడు మీదుగా బొగత జలపాతాన్ని బుధవారం చేరుకున్నాడు. ప్రజాపక్షం అతనిని పలకరించగా కొత్తగూడెం జిల్లాకు చెందిన కుంజా రాజ్ కుమార్ (24) సైకిల్ యాత్ర చేపట్టానని,కొత్తగూడెం నుండి ఆల్ ఇండియా సైకిల్ యాత్ర చేస్తూ మేఘాలయ వరకు యాత్ర చేస్తున్నట్లు పేర్కొన్నాడు. అతను ముఖ్య ఉద్దేశం అడవులను కాపాడడం కొరకు చెట్లను నాటండి. అడవులను నాశనం చేయవద్దని, మీ వంతు ఒక మొక్క నాటండి నీ ఉద్దేశంతో ఈ యాత్ర మొదలు పెట్టానని తెలిపాడు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క ను నాటి పర్యావరణాన్ని, భూమిని మానవాళిని రక్షించండి అని తెలిపారు.



## సైబర్ క్రైమ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై డి.శంకర్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండల కేంద్రంలో స్థానిక ఎస్సై డి.శంకర్ బుధవారం సైబర్ క్రైమ్ అవేర్నెస్ నేరాలు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు వాళ్ళమని చెప్పి ఓటీపీలు వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వరాదని తెలిపారు. సోషల్ మీడియాలో స్నేహితుల ఫోటోలు తో డబ్బులు పంపరాదని ఇలాంటి మెసేజ్లు వచ్చినా ఓపెన్ చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బలరాం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ పాఠశాలలో నోటు పుస్తకాల వితరణ



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ ప్రాథమిక పాఠశాల ను బుధవారం రోజున మండల విద్యాధికారి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఎప్పటికప్పుడు హోంవర్క్ తో పాటు చదువు, కథలు, ఆట పాటలు తో విద్యార్థులకు బోధించి ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విలువలతో కూడిన విద్య అందుతుందని విద్యార్థులందరూ కూడా తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన దేశపతి మోహన్ శర్మ 100 మంది విద్యార్థులకు 400పైగా నోటు పుస్తకాలు అందచేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు నవీన్ రత్నాకర్, మమత, జ్యోతిలక్ష్మి, మమత పాల్గొన్నారు.

# 350 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** గుజరాత్ నుండి మహారాష్ట్రకు తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యాన్ని అల్లాదుర్గం ఎస్సై డి.శంకర్ తన సిబ్బందితో పట్టుకున్నారు. మంగళవారం 161వ జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా లారీలో తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యాన్ని గుర్తిం చి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. సివిల్ సప్లై అధికారులు సమాచారం ఇవ్వగా వారు పోలీస్ స్టేషన్కు వచ్చి రేషన్ బియ్యం గా గుర్తించి ఈ బియ్యం 350 క్వింటల్లు ఉంటాయని తెలిపారు. బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పెద్ద శంకరంపేట సివిల్ సప్లై గోదాంకు పంపించి సంబంధిత డ్రైవర్ ఖర్చూర్ భాయ్ ఓనర్ రాజు రాథోడ్లపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు సివిల్ సప్లై ఫీల్డ్ ఇన్స్పెక్టర్ నాగరాజు సాయికుమార్ తెలిపారు.

# బ్యాంకర్లు రుణాలు మంజూరు చేసి లక్ష్యాలను పూర్తి చేయాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** జిల్లాలో ప్రాధాన్యతా రంగానికి బ్యాంకులు వచ్చే సంవత్సరం పూర్తి లక్ష్యాలు సాధించడానికి చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. వచ్చే వార్షిక సంవత్సరానికి (6517.51) కోట్ల రూపాయలతో జిల్లా వార్షిక రుణప్రణాళికను నిర్ణయిస్తూ జిల్లా వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ హాలులో సంబంధిత శాఖల అధికారులు బ్యాంకు మేనేజర్స్, వివిధ బ్యాంక్ కంట్రోలర్ తో బ్యాంకుల రుణవితరణ మరియు బ్యాంకు లింకేజీకి ఉన్న ప్రభుత్వ పథకాలపై డీసీసీ/ డివిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాస పథకం జిల్లాలో స్వయం ఉపాధి, రంగాలలో లక్ష్యాలు నిర్దేశించుకుని రుణాలు అందించాలని తెలిపారు. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైతాంగానికి లోన్స్ మంజూరు చేయాలన్నారు. కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు అధిక మొత్తంలో రుణాలు అందించి తోడ్పాటున అందించాలన్నారు.జిల్లా వార్షిక ఋణ ప్రణాళిక 202425 ప్రకారం వివిధ రంగాలలో 5857 కోట్లు రుణాల లక్ష్యం ఉండగా, 4366.84 కోట్లు (74.55 ) రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో వ్యవసాయతర రుణాల లక్ష్యం 3647.75 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో 2857.75 కోట్లు (78.34) మంజూరు చేయటం జరిగిందన్నారు. పంట రుణాల లక్ష్యం రూ.2267.25 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో రూ.1603.80 కోట్లు (70.74) మంజూరు చేయటం జరిగిందని చెప్పారు. 202526 వార్షిక ఋణ ప్రణాళిక ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, ఎల్ డి యం నరసింహ మూర్తి, డీడీఎం నాబార్డ్ కృష్ణ తేజ, ఎల్డిఓ ఆర్బీఐ శ్రావ్య , వివిధ వాణిజ్య, సహకార మరియు ఆర్ఆర్బి బ్యాంకుల కంట్రోలర్స్, బ్రాంచ్ మేనేజర్ లు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

### బిజెపి మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఆదేశానుసారం మనోహరాబాద్ మండలంలోని వెంకటాపూర్ అగ్రహారం గ్రామంలో బుధవారం మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు రాజేష్ గౌడ్, ఆంజనేయులు ముదిరాజ్ ల ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని, సీసీ రోడ్లు, పల్లె, పట్టణ ప్రకృతి వనాలు, స్మశాన వాటికల నిర్మాణం,ఉపాధి హామీ పనులతో పాటు ప్రజలకు ఉపయోగపడే మరెన్నో పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేంద్ర చారి, సీనియర్ నాయకులు పురం మహేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్ గౌడ్,ఉపాధ్యక్షులు చాకలి మల్లేష్, నాయకులు కొల్తూరి నరేష్ గౌడ్,కుంట మహేష్, ప్రణయ్, రాజు ముదిరాజ్, ప్రవీణ్ చారి, నాగు ముదిరాజ్, వివేక్, బిక్షపతి, రవి, మల్లేష్, పోచయ్య, శంకరయ్య, కిష్టయ్య, నర్సయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా దారుల నుండి గ్రామపంచాయతీ భూమిని కాపాడండి

### కలెక్టర్కు గ్రామస్తుల ఫిర్యాదు

### గ్రామస్తులతో చర్చించిన ఎమ్మార్వో



ప్రజాపక్షం/మనోహరాబాద్: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో గల సాయి సూర్య వెంచర్ లో 10 భూమిని గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే గ్రామానికి చెందిన కొంతమంది ఆశావాదులు అట్టి భూమిని కబ్జా చేసి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారు. కావున గ్రామస్తులు గ్రామ పంచాయతీకి చెందిన భూములను కబ్జాకారుల నుండి కాపాడాలని కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.స్పందించిన అధికారులు ఓపెన్ ఎంక్వయిరీ లో భాగంగా డిఎల్పిఓ యాదయ్య, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి తమ బృందంతో బుధవారం కళ్ళకల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కబ్జా అయినటువంటి భూమిని పరిశీలించి పూర్తి విచారణ చేపడతామని పేర్కొన్నారు. అలాగే కబ్జాకు పాల్పడిన వారికి నోటీసులు జారీ చేసి వారి వివరణ మేరకు గ్రామస్తుల ఫిర్యాదుని దృష్టిలో పెట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కళ్ళకల్ గ్రామంలో సుమారు 15 నుంచి 20 వెంచర్లు ఉన్నాయని వాటిని కూడా రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిని కబ్జాలు కాకముందే ఫన్సింగ్ లు వేసి భద్రపరచాలని గ్రామస్తులు కోరగా ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్ ముదిరాజ్, పంచాయతీ సెక్రటరీ ప్రియాంక, తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, మాజీ సర్పంచ్ కుమ్మరి వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు అచ్చగౌని ప్రభాకర్ గౌడ్, ఉట్ల సత్యనారాయణ ముదిరాజ్, వెంకటేశం గుప్తా, నాయకులు వీరబోయిన గోపాల ముదిరాజ్, నత్తి యాదగిరి ముదిరాజ్, దండు పోచయ్య, దాచారం రాజు ముదిరాజ్, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రవీందర్



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండ ల ఎంపిడిఒ గా రవీందర్ బుధవారం నూతన పదవీ బాధ్యతలు స్వీకరించారు.నిజాంబాద్ జిల్లా డిచ్పల్లి మండల్ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ బదిలీపై మనోహరాబాద్ వచ్చినట్లు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ కృష్ణమూర్తి ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యుల నిర్వహిస్తున్నారు.గతంలో ఎంపీడీవో గా పనిచేసిన వెంకటేశ్వర రెడ్డి పదవి విరమణ పొందడంతో కృష్ణమూర్తికి బాధ్యతలు అప్పగించారు.ప్రస్తుతం ఎంపీడీవో గా చార్జ్ చేసుకున్న రవీందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మండలంలోని 17 గ్రామ పంచాయతీల ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని,తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు.

## ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** ఎస్సీ 57 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని హోలియా దాసరి హక్కుల పోరాట సమితి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి అన్నారు. బుధవారం నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ను అమలుపరిచి భూమిలేని 59 కులాల దళితులకు భూ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ సంస్థల రంగంలోనూ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఎస్సీ 59 దళితుల సమగ్ర అభివృద్ధి పైన అసెంబ్లీలో లేదా క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఎస్సీలకు ఉన్న 15 నుంచి 22 శాతం వరకు రిజర్వేషన్ పెంచాలని కోరారు. హోలియ దాసరి కులం విద్యార్థులకు అన్ని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకునేందుకు ఎలాంటి ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ లేకుండా నేరుగా సీట్లు కేటాయించాలన్నారు. తహసిల్దార్ కార్యాలయంలోనె హోలియో దోసరులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం అందించినందుకు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలిచిందని ఎకరాకు 6000 చొప్పున ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయం అని నస్కల్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మద్దికుంట శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, నిరుపేదల పెన్నిధి సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు .రాష్ట్రంలో పేదల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు దొంతరమైన ఎల్లవ్వ, వడ్ల యాదమ్మ, అరటి రేణుక మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నామన్న మాకు కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో ఇల్లు మంజూరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి సిద్ధ రాములు, బక్కన్న గారి లింగం గౌడ్, నాతి లక్ష్మా గౌడ్, నర్సా గౌడ్,అజయ్, దేవరాజు యాదవ్, మెట్టు వెంకట్ , సద్దాం,దేశెట్టి రాజు, సురేష్ కిషన్,సత్యం, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ రాజేశ్ ఆదేశాల మేరకు సైబర క్రైమ్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వ ఆదికారులు అని, బ్యాంక్ వాళ్లని, చెప్పి ఓటిపిలు, వ్యక్తిగత సమాచార ఇవ్వరాదని తెలిపారు. అలాగే స్నేహితుల పోటోలతో సోషల్ మీడియాలో డబ్బులు అడిగిన ఎవ్వరికి డబ్బులు పంపరాదని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో ఎలాంటి ఏపికే ఫైల్స్ వస్తే ఏపెన్ చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కాంతరావు, ప్రసాద్, ఇద్దరు కానిస్టేబుల్, స్థానిక ప్రజలు పాల్గోన్నారు.

# బేటి బచావో ..బేటీ పడావో అవగాహన కార్యక్రమం




- జిల్లా మహిళా సాధికరత సమన్వయకర్త పల్లవి

**ప్రజాఫక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ,జిల్లా మహిళా సాదికారత కేంద్రం ఆద్వర్యంలో బేటీ బచావో. బేటీ పడావో అవగాహన కార్యక్రమం పాస్తాపూర్ అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాదికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి మాట్లాడుతూ మహిళల చట్టాలు ,బాల్య వివాహాల నిర్మూలన ,విద్య ప్రాముఖ్యత ,హెల్ప్ లైన్ సెంబర్లు ,ఆరోగ్య సూత్రాలు వంటి తదితర అంశాలు తెలియజేశారు. ఆడపిల్ల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఆడపిల్లలను చదివించాలి, రక్షించాలి ,ఎదగనివ్వాలి ,బ్రతకనివ్వాలి అనే ఉదేశ్యంతో ప్రతిజ్ఞ, చేసారు. మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపర్వైజర్ నీరజ, స్కూల్ హెచ్ఎం.హెల్త్ సూపర్వైజర్లు విశాల ,అంగన్వాడీ టీచర్లు ,ఆశలు, ఎఎన్ఎంలు సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతల్లో రూ.186 కోట్ల 60 లక్షల రైతు భరోసా



**ప్రజాఫక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లాలో రూ. 186 కోట్ల 60 లక్షల రైతు భరోసా నిధులు రైతుల ఖాలతో జమ అయినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో గత మూడు రోజులుగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో రూ. 186 కోట్ల 60 లక్షల రూపాయలు 24 మండలాలకు చెందిన రెండు లక్షల ఆరవై ఐదు వేల 156 మంది రైతుల ఖాతాలలో జమ చేసినట్లు బుదవారం నాడు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం వల్ల జిల్లాలోని సన్న ,చిన్న రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. జిల్లాలో పంటలు సాగు ,చేసిన రైతులందరికి భరోసా నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. వర్షాకాలం పంట పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కార్యక్రమంలో ఖరీఫ్ సీజన్‌కు ఎకరాకు రూ. 6 వేలు చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందజేసిన పెట్టుబడి సాయం డబ్బులతో రైతులు నాణ్యమైన విత్తనాలు ఎరువులు, కొనుగోలు చేసి ఖరీఫ్ పంటలు సాగు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

# దళితుడిపై దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**ప్రజాపక్షం/నిజాంపేట్:** బచ్చురాజ్ పల్లి కి చెందిన దళితుడైన గాజుల పల్లి స్వామి తన భూమిలో ట్రాకర్ తో దున్నుతుండగా అడ్డగించి దాడికి పాల్పడిన తిప్పనగుళ్ళ కు చెందిన నిందితుడైన సహదేవ్ ను వెంటనే అరెస్టు వేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. నిజాంపేట్ మండలం బచ్చురాజ్ పల్లి లో దాడికి గురైన బాధితుడు స్వామిని పరామర్శించి వివరాలను డిబిఎఫ్ బృందం తెలుసుకుంది.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ గ్రామం లోని సర్వే నెంబర్ 163,164 లోని 3.30 ఎకరాల భూమి ని తిప్పనగుళ్ళ గ్రామానికి చెందిన బిసి లైన గౌరి రాజయ్య,గౌరి బుచ్చమ్మ ల వద్ద గత 40 సంవత్సరాల కింద భూమిని కొనుగొలు చెశారన్నారు. నాటి నుండి భూమి ని దళితులు సాగు చేసుకుంటు జివిస్తున్నారు. దళితులకు ప్రభుత్వం సైతం పట్టా కూడా జారి చెసిందన్నారు. గత సంవత్సరం నుండి సహదెవ్ అడ్డుకుంటు బెదిరింపులకు పాల్పడుతు దాడి కి గురి చేస్తున్నాడని అన్నారు. బాధితుల పిర్యాదు మేరకు పొలీసులకు ఫిర్యాదు గా ఒక రోజు తర్వాత ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసు పైన తూప్రాన్ డివిస్పి విచారణ చేసినందున ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులో నిందితులను అరెస్టు చేసి దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్, గిరిజన నాయకుడు వినోద్, బాధితుడు స్వామి, బాబు, శీను, తదితరులు పాల్గొన్నారు.

# రెండు వేరు వేరు కేసులలో నలుగురికి జీవిత ఖైదు

-జిల్లా ఎస్పి పరితోష్ ఫంకజ్



**ప్రజాఫక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** రెండు వేరు కేసులలో నలుగురికి జీవిత ఖైదు విధించినట్లు ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. హత్య కేసులో నిందితుడు పట్లోళ్ల రమణ అలీయాస్ రమేష్ కు జీవిత ఖైదు, వరకట్నం వేదింపుల కేసులో, బుక్కా జాఫర్ సయ్యద్ మోయినుద్దీన్, జహీరా బీలకు జీవిత ఖైదు వేసినట్లు ఎస్పీ వివరాలు వెల్లడించారు. నేరం సంఖ్య కేసు నం 116/2018 సెక్షన్ 302 ఐపిఎస్ ప్రకారం సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలో చోటుచేసుకున్న హత్య కేసులో నిందితుడైన పట్లోళ్ల రమణ అలీయాస్ రమేష్ కు యావజ్జీవ కారాగార శిక్ష విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జీ జి భవాని చంద్ర తీర్పు ఇచ్చారు. శిక్షతో పాటు రూ. 500 జరిమాన విధించారు. జరిమాన చెల్లించకపోతే 15 రోజుల సాదారణ జైలు శిక్ష విధించాలని ఆదేశించారు. కేసు వివారల్లోకి వెళ్లితే మృతురాలు భాగ్యలక్ష్మి భర్త నర్సింలు (38) సంవత్సరాలు వృత్తి టైలరింగ్ పని చేసుకుంటూ తన తల్లి గారి గ్రామం మక్తా అల్లూరు లో నివాసం ఉంటున్నది. అదే గ్రామానికి చెందిన పట్లోళ రమణ కు అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అందరి ముందు అడగగా నిందితుడు పట్లోళ్ల రమణ ఎలాగైన బాగ్యలక్ష్మి ని చంపి అప్పు గొడవ లేకుండా చేయాలని నిర్ణయించుకొని తేది 20072018 నాడు పోన్ ద్వారా పిలిచి వారి పశువుల కొట్టంలో బాగ్యలక్ష్మి గొంతు నులిపి చంపి ఉరివేసుకొని చనిపోయినట్లుగా చిత్రీకరించాడు. ఈ విషయంలో తలారి లక్ష్మి చట్టరీత్యా తగు చర్య తీసుకోవలసిందిగా సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు చేయగా అప్పటి ఎస్‌హెచ్‌ఓ జి యాదవరెడ్డి ఎస్ఐ కేసు నమోదు ఇన్వెస్టేగేషన్ పూర్తి చేసిన శివకుమార్ ఇన్స్పెక్టర్ న్యాయ స్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేసారు. నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన అదికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ విజయ్, శంకర్ రెడ్డి, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ శివరాములు ,అశోక్ కోర్టు లైజినింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ ,కానిస్టేబుల్ రాగవేంద్ర కె. సత్యనారాయణ ఎస్ఐ లను ఎస్పీ అభినందించారు.

# నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం



కొల్చారానికి నిరంతరం సరఫరా కు అవకాశం ఉన్న ఆ ఊసే లేదు

మారని విద్యుత్ అధికారి తీరు

స్వంత డబ్బులతో మరమ్మత్ లకు పూనుకున్న రైతులు

**ప్రజాపక్షం/కొల్చారం :** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఓవైపు సరఫరాకు అంతరాయం ఏర్పతుండగా, మరోవైపు రైతుల ప్రాణాలకు ప్రమాదం తెచ్చి పెడుతుంది. కొల్చారంలోని విద్యుత్ సబస్టేషన్ నుండి త్రిపేస్ సరఫరా కావలసిన అప్పాజీ పల్లి లో విద్యుత్ అధికారుల తీరుతో నిత్యం జనాలు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా విద్యుత్ లైన్లు వైర్లు తెగిపడి వ్యవసాయపొలంలో దర్శన మిస్తున్నాయి. ప్రతి వారంలో రెండు మార్లు విద్యుత్ లైన్ల కింద చెట్లు కొడుతున్నామని ప్రకటనలు చేస్తున్న ఏఈ సమస్యలు అమలు చేయడంలో ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తూ కరెంట్ కట్ చేయడం ఏంటని మండల ప్రజలు వాపోతున్నారు. వారం వారం చెట్లు కొడుతున్నామని చెప్పి విద్యుత్ అంత రాయానికి సహకరించాలని ప్రకటనలు చేస్తూ విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నారనడానికి నిలువెత్తు నిదర్శనాలే అందుకు సాక్ష్యాలుగా మిగులుతున్నాయి. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అధికారులు సర్వీస్ చేయాలని పలుమార్లు ఉన్నతాధికారులు సూచిస్తున్నా ఏఈ, ఇతర సిబ్బంది తీరు అందుకు పూర్తి భిన్నంగా మారింది. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంతో ఓవైపు సరఫరాకు అంతరాయం ఏర్పతుండగా, మరోవైపు ప్రజల ప్రాణాలకు ప్రమాదం తెచ్చి పెడుతోంది. విద్యుత్ తీగలు వ్యవసాయ పొలంలో నేలను తాకుతున్నా పట్టించుకో వడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలో నిత్యం రోజు లో పది నుండి పదిహేను సార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. కౌడిపల్లి 1 32 కేవి నుండి కొల్చారం సబ్ స్టేషన్ కు సరఫరా లో సమస్య ఏర్పడినపుడు మెదక్ వైపు నుండి మంభోజపల్లి నిజాం దక్కన్ షుగర్ ప్యాక్టరి సమీపంలో కొల్చారం సబ్ స్టేషన్ కు విద్యుత్ ను నిరంతరం సరఫరా చేసేందుకు సంవత్సరం క్రితమే కట్ పాయింట్ ఏర్పాటు చేశారు. అక్కడ నుండి తీసుకునే అవకాశం ఉన్న ఏఈ నిర్లక్ష్యం వల్ల సమస్య వచ్చి నప్పుడల్లా మండల కేంద్రంతో పాటు పరిసరా గ్రామాలన్నీ చీకట్లోనే మగ్గుతున్నాయి.

# ఎమ్మెల్యేను కలసిన సంగారెడ్డి ఎమ్మెర్వో జయరామ్



**ప్రజాఫక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెర్వో జయరామ్ మార్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు.

# కలెక్టర్ ప్రావీణ్యను కలసిన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్



**ప్రజాఫక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** నూతనంగా నియమితులైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యను సంగారెడ్డి ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ బాయి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె నూతన కలెక్టర్‌తో అభివృద్ధి పై చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మి నవ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్



**ప్రజాఫక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా ప్రదాన న్యాయమూర్తి జి.భవాని బుదవారం నాడు మర్యాదపూర్వకంగా నూతనంగా నియమితులైన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య కలిసారు. ఈ సందర్బంగా సంగారెడ్డి న్యాయస్థాన సముదాయ భవనంలోని జిల్లా జడ్జీ చాంబర్లో ప్రదాన న్యాయమూర్తికి పూల మొక్కను అందించారు. ఈ సందర్బంగా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఏ) ఆద్వర్యంలో అమలు చేసే న్యాయ సహాయ కార్యక్రమాలపై ఇరువురు కొద్ది సేపు చర్చించారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**ప్రజాఫక్షం /కొండాపూర్ :** విద్యార్థులను ,ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం లేక వారు పడే ఇబ్బందులను గుర్తించి సంగారెడ్డి నుండి మైతాప్ ఖాన్ గూడ వరకు ఏర్పాటు చేయాలని సంగారెడ్డి శాసన సభ్యులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు సంగారెడ్డి ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కు ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు నాగేష్ ముదిరాజ్ ,బీఆర్ఎస్ నాయకులు శ్రీదర్ రెడ్డి ,శేఖర్ ,పాపయ్య, లు కలిసి వినతి పత్రం అందజేశారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మైతాప్ ఖాన్ గూడ నుండి మునిదేవుని పల్లి ,గొల్లపల్లి ,గుంతపల్లి, ఎదరుగూడెం, మల్లేపల్లి, మల్కాపూర్, చింతల్ గ్రామాల నుండి విద్యార్థులు ,కూరగాయలు పండించే వ్యవసాయ రైతులు సంగారెడ్డి కి నిత్యం చాలా మంది ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు. ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక వీరందరూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే బస్సు సర్వీసును ప్రారంభిచాలని ఎమ్మెల్యేకు ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు.



# వరి సాగులో విత్తన ఎంపిక కీలకం..

-ఎఒ శ్రీనాథ్

**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్:** వరి సాగులో విత్తన ఎంపిక కీలకంగా ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనాథ్ అన్నారు.బుధవారం సిద్ధిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో నారు మడిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు తెలియజేవారు.నేల స్వభావాన్ని బట్టి విత్తన రకాలను ఎంపిక చేసుకోవాలని తద్వారా అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు. వానా కాలంలో నారుమడి తయారు చేసుకోవడం విత్తన శుద్ధి తెగులు నివారణ వంటివి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో వినిల,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయానికి పూజా సామాగ్రి

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం స్వామివారికి ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజ నిర్వహించారు. గణపురం మండల కేంద్రంలోని సోమేశ్వర మెడికల్ స్టోర్స్ నిర్వాహకులు పబ్బ వర్షిని రాకేష్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజ అనంతరం రాకేష్ వర్షిని దంపతులు 3000 రూపాయలతో పూజా సామాగ్రిని ఆలయ అర్చకులుకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్, కమిటీ సభ్యులు బండారు శంకర్,మూల శ్రీనివాస్ గౌడ్,బాటిక స్వామి, మాదాసు అర్జున్, మాదాసు మొగిలి, బూర రాజగోపాల్, పాండవుల భద్రయ్య, దయ్యాల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను తక్షనమే పూర్తి చేయాలి..

-బేగంపేటలో గ్రామస్తుల నిరసన..



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల కేంద్రం నుండి బేగంపేట గ్రామానికి అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్డు నిర్మాణ పనులను తక్షనమే పూర్తి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.బుధవారం గ్రామంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను అసంపూర్తిగా కంకర పోసి వదిలివేయడంతో రోడ్డు పక్కన ఉన్న ఇళ్ళలోకి దుమ్ము ధూళి చేరడమే కాకుండా ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామం నుండి వివిధ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి ప్రయాణించాలంటే వాహనదారులు నరకయాతనగా ప్రాణాలను అరి చేతుల్లో పెట్టుకొని ప్రయాణం చేయావలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదం సంబవిస్తే గానీ స్పందించరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పక్షం రోజుల్లో అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్డు నిర్మాణ పనులను చేపట్టని యెడలా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రవిందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి,ఎల శేఖర్ బాబు,నరేష్,సంపత్,రవి,కనకయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషిచేయాలి

జిల్లా కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** భూ సమస్యలపై వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిష్కారానికి కృషిచేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లి గ్రామపంచాయతీలో నూతన ఆర్ఓఆర్ చట్టం భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులకు జిల్లా కలెక్టర్ అకస్మీకంగా తనికీ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డు విచారణ పూర్తి చేసి పరిష్కరించాలన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో విచారణ పూర్తయిన వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలన్నారు. భూభారతి చట్టం ప్రకారం వాటిని పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖా.స్తుకు వాటి పూర్తివివరాలు తీసుకోవాలని, భూభారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ గ్రామంలో రైతులు, వ్యవసాయ భూమి, ప్రభుత్వ భూమి తదితర భూమి పూర్తి వివరాలతో విలేజ్ ప్రోఫైల్ తయారు చేయాలని తహశీల్దార్‌కు ఆదేశించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ హరికిరణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మానసిక, శరీర వికాసానికి యోగ పునాది**

మానసిక, శరీరక వికాసానికి యోగ పునాది, బడుల్లో యోగ సాధన తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. ఈకార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఆసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, తోట సతీష్, అరవింద్, విక్రం రెడ్డి, కె. అంజయ్య, శ్రీనివాస్, చిప్ప ప్రభాకర్, రఘువర్ధన్‌రెడ్డి,లక్కిరెడ్డి విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల విషయంలో తప్పదోవ పట్టిస్తున్నారు




**ప్రజాపక్షం/నిజాంసాగర్:**ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిజాంసాగర్ మండలానికి చెందిన జయప్రదీప్ అనే వ్యక్తి డబ్బులకు ఆశపడి మోస పూరిత ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. బుధవారం నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామ శివారులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గతంలోనే కమిటీలు ఏర్పాటు చేశామని, వారి ఆమోదంతోనే లబ్ధిదారుల ఎంపిక జరిగి విడుతల వారీగా నిర్మాణాలు కొనసాగుతాయని, లబ్ధిదారులు, ప్రజలు ఆందోళన చెందవలసిన పని లేదన్నారు. 35 సం.ల పాటు తెదేపా,టిఆర్ఎస్, కాంగ్రెస్ అంటూ నిలకడ లేకుండా పార్టీలో ఉండి జనాలను తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు. ఆయన మాటలను ఎవరూ నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,తదితరులున్నారు.

# కలెక్టర్ హైమావతిని పూల మొక్కను అందించిన సిపి అనురాధ



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ హైమావతిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ బుధవారం మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్కను అందచేశారు. జిల్లా శాంతిభద్రతల సమస్యలపై ఇరువురు చర్చించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, భూభారతి సదస్సులు తదితర అంశాలపై చర్చించారు. సిపి వెంట అడిషనల్ డిసిపి అడ్మిన్ సుభాష్‌చంద్రబోస్. ఏసిపి రవీందర్‌రెడ్డిలు సైతం కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళ, శిశు సంక్షేమ ఆధ్వర్యంలో పాపను దత్తత ఇచ్చిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశుగృహా నుండి బుధవారం ఒక పాపను తమిళనాడు రాష్ట్రంకు చెందిన దంపతులకు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ చేతుల మీదుగా అధికారికంగా దత్తత ఇచ్చారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పాపను దత్తన ఇచ్చారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలన్నారు. అక్రమంగా పిల్లలను దత్తత తీసుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మికాంత్‌రెడ్డి, బాలరక్ష భవన్ కోఆర్టినేటర్ మమత. జిల్లా బాలపరిరక్షణ అధికారి రాజు,రమేశ్ , శిశు గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికశాఖ మంత్రిని కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు, గనులశాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్‌వెంకటస్వామిని సచివాలయంలో తన చాంబర్‌లో మంత్రిగా బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా బుధవారం సిద్దిపేట జిల్లా గ్రంథాల చైర్మెన్ కేడలం లింగమూర్తి మంత్రి చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువతో ఘనంగా సన్మానం చేశారు. మంత్రిని కలిసిన వారిలో హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవిందర్, ఐలేని శ్రీనివాస్‌రెడ్డి, మరియు మైదం శెట్టి మనోజ్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటాలి

పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటిన విద్యార్థులు, ఉపాధ్యాయులు



**ప్రజాపక్షం/వాజేడు :** అడవుల సంరక్షణకై ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటాలి అని ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అన్నారు.వాజేడు మండలంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి 65 మొక్కలు నాటారు. నాగారం గ్రామ పంచాయతీ నర్సరీ నుండి వివిధ రకాల పండ్ల మొక్కలు,పూల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు తీసుకొచ్చి నాటారు . విద్యార్థులకు పర్యావరణ ప్రాముఖ్యతను మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాలలోని ప్రతి ఒక్క విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక మొక్కను నాటి సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పొరిక స్వరూప్ సింగ్, చల్లగురుగుల మల్లయ్య, రంగు ఆనంద్, నునావత్ శ్రీకాంత్, బొగ్గం కుమార్ బాబు, కంచు ప్రభాకర్, తెల్లం రాజ్యలక్ష్మి, షిండే రాజేష్, అట్టం అమ్మాజీ రాణి, జర్పుల వస్య పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**ప్రజాపక్షం/గణపురం:** తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న మండల స్థాయి ఎంపిక పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించినట్లు మండల విద్యాధికారి ఊరుగొండ ఉప్పలయ్య తెలిపారు. గణపురం మండలం లోని వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికైన విద్యార్థులు ఈ నెల 23న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దేసు సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కోసరి సరిత, సాంబరాజు, గఫూర్, మమత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ బోనాల వేడుక

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణ పరిధిలోని పూసాల లో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల వేడుకను బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లికి పాలు బెల్లం శాఖతో బోనం వండుకొని శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా అమ్మ వారి ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా గుర్రాల మల్లేశం మాట్లాడుతూ ప్రతి ఏటా పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం,వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్,కార్యదర్శి కంకణాల సతీష్, మాజీ పద్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్,డైరెక్టర్లు సనవేణి లక్ష్మయ్య, కంకణాల కనకయ్య, భూత గడ్డ కనకయ్య, ఉస్తేం లక్ష్మీ నారాయణ, కంకణాల శ్రీనివాస్, పోచవేణి రవి, మాజీ ఎంపీటీసీ కంకణాల ఆశాలు,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ ఉస్థేం రవి, సిద్ధ తిరుపతి, గుర్రాల కిరణ్, ఉస్తేం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## గడ్డి మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య



**ప్రజాపక్షం/గంగాధర:** తీవ్రమైన కడుపు, మోకాళ్ల నొప్పి భరించలేక వృద్ధుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన గంగాధర మండలం కొండయ్యపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొండయ్యపల్లి గ్రామానికి చెందిన రేండ్ల రామస్వామి (74) ఈనెల 16న ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ 17న మరణించాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి.వంశీకృష్ణ తెలిపారు.

## మడిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు




**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికై బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులో మొత్తం 341 ధరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు సత్యనారాయణ, శంకర్, ఎంపిఎస్ఓ రమేష్, సర్వేయర్ మనోజ్‌రావు రైతులు పాల్గొన్నారు.

## కేశవపట్నం ఎస్ఐగా శేఖర్‌రెడ్డి



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం కేశవపట్నం ఎస్సైగా శేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. జమ్మికుంటలో ఎస్సైగా విధులు నిర్వర్తించిన శేఖర్ రెడ్డి సాధారణ బదిలీలో భాగంగా కేశవపట్నం ఎస్ఐగా బుదవారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కొత్తపల్లి రవి బదిలీపై కరీంనగర్ విఆర్‌కు వెళ్లారు.

## సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**ప్రజాపక్షం/చొప్పదండి:** ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు కృతజ్ఞత తెలుపుతూ చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ఒల్లాల కృష్ణహరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, గాజంగి రాములు, కట్టెకోల తార, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, కడారి శంకర్, మావురపు రాములు, బండారి అంజి, గ్రామ శాఖ అధ్యక్షుడు గన్ను సంజీవరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ క్రైం పట్ల అవగాహన కలిగి ఉండాలి




**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** డ్రగ్స్, సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఇల్లందకుంట ఎఎస్ఐ మల్లయ్య, కానిస్టేబుల్ శివాజీలు వివరించారు. బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలైన గంజాయి, సిగరెట్, మత్తుపదార్థాలు, చెడు అలవాట్లు, వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచి మార్గంలో ఉంటూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పే సన్మార్గంలో ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్ వేణు, కె.సత్యం, ఎం.సమ్మిరెడ్డి, కె.శంకర్, సిహెచ్.రామకృష్ణ, జి.అన్నపూర్ణ, ఎ.సురేష్, జె.రాధిక రాణి, పరమేశ్వర్ పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం కోసం బిజెపి నాయకుల ధర్నా



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం లక్ష్మీ దేవి పల్లి గ్రామంలో నూత బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లక్ష్మి దేవిపల్లి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. ప్రతి యేటా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు వినుకొండ నరసింహారెడ్డి, గాలిపెల్లి శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, సత్యనారాయణ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాలలో నోట్‌బుక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాలలో ఉచిత నోట్ బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి రాములు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ 2025 26 విద్యాసంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాలకు ఒకటి, రెండు తరగతులకు 3 పుస్తకాలకు (తెలుగు, ఇంగ్లీష్, గణితం) మూడు నోట్ బుక్కులు, 3,4,5 తరగతులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం పుస్తకాలతో పాటు నాలుగు నోట్ బుక్కులు ప్రభుత్వం ఉచితంగా అందజేసారు. ప్రభుత్వం ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత టెక్స్ట బుక్స్, యూనిఫామ్స్, నోట్ బుక్స్, నాణ్యమైన విద్య అందిస్తుందని, కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుల కె.గోపి , ఉపాధ్యాయులు బి.వరలక్ష్మి, ఎస్.సంపత్, జె.వీరస్వామి, పి.సతీష్ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు ప్రమాదకరం

గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ



**ప్రజాపక్షం/గంగాధర:** డ్రగ్స్, సైబర్‌నేరాల పట్ల విధ్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ అన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విధ్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై సైబర్ నేరాల నియంత్రణపై పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను జీవితంపై వాటి ప్రభావం ఎలా ఉంటుందో విధ్యార్థులకు వివరించారు. ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశం కోసం మండల స్థాయిలో విద్యార్థులకు బుధవారం ఎంపిక పోటీలు నిర్వహించినట్లు ఇల్లందకుంట మండల విధ్యాధికారి రాములు నాయక్ తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపికైన విధ్యార్థులకు జిల్లాస్థాయిలో జూన్ 23 నుంచి 26 వరకు పోటీలు నిర్వహిస్తారని, జిల్లా స్థాయిలో ఎంపికైన విధ్యార్థులకు రాష్ట్రస్థాయిలో జులై 1 నుంచి 5 వరకు విధ్యార్థులను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో 60 మంది బాలికలకు, 60 మంది బాలురకు అడ్మిషన్ అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఉమాదేవి, మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ రమేష్, సంపత్, సిరిసేడు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.